www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 6 ఫిబ్రవరి 2025

5

అన్నమయ్య



క్యూఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు : ఎస్ఇ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇకపై విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు మరింత సులభతరమని విద్యుత్ ఎస్ఇ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసం నుంచి విద్యుత్ బిల్లులో క్యూఆర్ కోడ్ వస్తుందని, వినియోగదారులు ఈ కోడ్‌ను స్కాన్ చేసి యుపిఐ పేమెంట్ ద్వారా ఫోన్‌పే, గూగుల్‌పే మొదలైన యూపిఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఇఇ ఎస్.రాజశేఖర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- నిరసనలో వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి – రాయచోటి టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టిన చట్టాలను రద్దు చేయాలని సిఐటియు, ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం దేశవ్యాప్తంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక, రైతు సంఘాలు పిలుపు మేరకు స్థానిక రాయచోటిలో మున్సిపల్ కార్యాలయం నుండి ప్రభుత్వాసుపత్రి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎ.రామాంజులు, ఎం. సాంబశివలు, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేసిందన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. సంఘం పెట్టుకొనే హక్కు, సమ్మె చేసే హక్కు, యజమానులతో జీతభత్యాల కోసం బేరమాడే హక్కు వంటివి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసే మానిటైజేషన్ ఆఫ్ పైప్ లైన్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి కనీస పెన్షన్ రూ.9 వేలకు తక్కువ లేకుండా చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణ, రాంబాబు ఈశ్వర్‌రెడ్డి, నాగమణి, సుమలత, అరుణ, భూదేవి, పద్మజ, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పి.ఎల్.నర్సింహులు, సురేష్, కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శి మహేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవరావు, హరి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఎఐటియుసి రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల రమణ, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక పేదలకు దగా చేసే బడ్జెట్‌ను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ ఎదురుగా, అనిబిసెంట్ సర్కిల్‌లో ఎపి రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో చేపట్టారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కదిరి రోడ్డు, బెంగళూరు రోడ్డులపై ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ సిఐ మోహన్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన విరమింపచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, ప్రజలను దగా చేసేదిగా ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోతలు విధించారని, దీని వలన వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు భారీగా నిధులు తగ్గించడం అన్యాయమన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారే తప్ప, ఏ రంగానికి, అభివృద్ధికి నిధులు బడ్జెట్లో కేటాయింపు చేలేదని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డి, బికెఎంయు జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఐద్వా నాయకులు కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు నారాయణ, పవన్, రాజశేఖర్, రెడ్డిప్రసాద్, చాంద్ బాషా, రామ కృష్ణ, చలపతి నాయుడు, రాజు, శంకర్ నాయక్, నరసింహులు, నవాజ్, ఎంటి యుసి నాయకులు కృష్ణప్ప, తిరుమల, ముబారక్, నాగరాజు, పృథ్వి పాల్గొన్నారు.

సుండుపల్లె : గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఒబులేసు, శరమంద, నాగేంద్ర, ఆనంద్, కృష్ణయ్య, రామసుబ్బమ్మ, యల్లమ్మ, ఓబుళమ్మ పాల్గొన్నారు. **చిన్నమండెం:** బిజెపి అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్ష కార్మిక, రైతు సంఘాలకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయకులు రెడ్డెమ్మ, మేరీ, సులోచన, శ్రీలత, సిద్దమ్మ, మునీరా, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్, మండల అధ్యక్షులు పుల్లయ్య, కార్యదర్శి, జాన్ ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, నాయకులు యానాదయ్య, పెంచలయ్య, సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అలీష్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పురపాలక కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, నాయకులు ఈశ్వరమ్మ, మున్సిపల్ కార్మికులు సురేష్, ప్రసాద్, లక్ష్మీదేవి, సారమ్మ, బాలాజీ పాల్గొన్నారు.



రాయచోటి : నిరసన తెలుపుతున్న వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు



రైల్వేకోడూరు : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు



మదనపల్లె :కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా రాస్తారోకో చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పల్లెపండుగ పనులు వంద శాతం పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో రూ.100 కోట్ల అంచనాతో చేపట్టిన పల్లె పండుగ పనులను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పల్లె పండుగ పనులు, ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, మండల స్థాయి ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పల్లె పండుగ ద్వారా మంజూరైన పనులు ఎన్ని, పూర్తి చేసినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, కొత్తగా మంజూరైన వాటిలో చేపట్టిన పనులు, సాధించిన ప్రగతి అంశాలను సమీక్షించారు. ఇంకనూ ప్రారంభించని పనులపై ఆయా మండల అధికారులతో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో వెనకబడిన రైల్వేకోడూరు, రాజంపేట, తంబళ్లపల్లి మొలకలచెరువు, బి.కొత్తకోట తదితర మండలాల అధికారులతో సమీక్షించి కారణాలు అడిగి తెలుసుకుని ప్రగతి సాధనకు తగు సూచనలు జారీ చేశారు. పల్లె పండుగ పనులన్నీ ఈ మాసాంతంలోగా పూర్తి చేయాలని, ఎవ్వరూ పనులు పెండింగ్ ఉంచరాదని, పంచాయతీరాజ్ ఇఇలు, డిఇలు బాధ్యత తీసుకొని పనుల పూర్తికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిలో ఉన్న ఇళ్లను మార్చి మాసాంతంలోగా పూర్తి చేయడానికి గృహ నిర్మాణశాఖ అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. వారం వారం దశల వారీ లక్ష్యాన్ని నిర్ణయించుకొని, మొత్తం ఇళ్లను పూర్తి చేయడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందులో మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒ, హౌసింగ్ డిఇ, ఎఇలు పూర్తి సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ మోడ్ క్రింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడైనా అలసత్వం వహిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి ఎక్కడైనా ఇసుక, సిమెంటు, స్టీలు సమస్య ఉందా అని అధికారులతో ఆరా తీశారు. లక్ష్యంలో వెనుకబడిన మండలాలలో ప్రతి బుధవారం హౌసింగ్ ప్రోగ్రాం జరగాలని, ప్రతి శనివారం లేఅవుట్ సందర్శన తప్పనిసరిగా చేసి లక్ష్యం ప్రగతి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, హౌసింగ్, డిఆర్‌డిఎ, జిఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, మండల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : డిటిసి



ట్రాఫిక్ నియమాలపై వివరిస్తున్న డిటిసి ప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రహదారి భద్రతా నియమాలు..సురక్షిత ప్రయాణానికి సోపానాలని, రోడ్డు జిల్లా రవాణా అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా రవాణా అధికారితో పాటు మదనపల్లి ఆర్‌టిఒ అశోక్ ప్రతాప్‌రావు, ఎంవిఐలు శివలింగయ్య, దినేష్ చంద్ర, శ్రీహరి, జనజాగృతి సమాజ సేవాసమితి వ్యవస్థాపకులు బాలజ్యోతి, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిటిఒ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, నాలుగు చక్ర వాహనదారులకు సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలన్నారు. జనవరి 15న ప్రారంభమైన రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఫిబ్రవరి 15న ముగియనున్నాయని తెలిపారు. విద్యార్థులు రహదారి భద్రత నియమాలపై కుటుంబ సభ్యులకు, ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అతివేగం అనర్థదాయకం, మితవేగం ఆనందదాయకమని వెల్లడించారు. పట్టణంలోని వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులచే స్థానిక మహిళా డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీ చేపట్టి, బెంగళూరు బస్టాండులో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రీడా పోటీలు

అనంతరాజుపేటకు పరుగు, డిస్కస్‌త్రోలో బహుమతులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 11వ అంతర్ కళాశాలల క్రీడ, సాంస్కృతిక పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. విద్యార్థులు తమలోని సామర్థ్యాలను, నైపుణ్యాలు ప్రదర్శించడంతో పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఉద్యాన యూనివర్సిటీ విసి డాక్టర్ కె.గోపాల్ మంగళవారం ప్రారంభించిన సంగతి తెల్సిందే. 9 కళాశాలల నుంచి 450 మంది విద్యార్థులు పోటీ పడుతున్నారు. ఉద్యాన వర్సిటీ 11వ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం రన్నింగ్, హైజంప్, త్రోబాల్, డిస్కస్ త్రో, సాఫ్ట్‌పుట్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, బాడ్మింటన్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. రంగోళి, క్లే మోడలింగ్(మట్టితో కళాకృతులు), విజిటబుల్ కార్వింగ్ (కూరాగాయలతో కళాకృతులు), వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు మట్టితో, కూరగాయలతో ఆలోచింపచేసే కళాకృతులు రూపొందించారు. సాంస్కృతిక పోటీల్లో భాగంగా సాయంత్రం మోనో యాక్టింగ్ (ఏకాంకిక), స్కిట్ (లఘు నాటిక)వన్ యాక్ట్ ప్లే(ఏకపాత్రాభినయం) అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా గురువారం కబడ్డీ, బాస్కట్ బాల్, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ పోటీలతో పాటు మైమ్(మూకాభినయం), గ్రూపు డ్యాన్స్ అంశాల్లో పోటీలు కొనసాగుతాయి.



పరుగు పందెంలో పాల్గొన్న వివిధ జిల్లాల క్రీడాకారులు



త్రోబాల్ పోటీలో తలబడుతున్న అనంతరాజుపేట-మార్కాపురం క్రీడాకారులు

పరుగు పందెం పోటీల్లో అనంతరాజుపేట విజయం

డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ అంతర్ కళాశాలల 11వ క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో భాగంగా బుధవారం నిర్వహించిన పోటీల్లో అనంతరాజుపేట విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించారు. బాలుర 1500 మీ పరుగులోపి. తేజ(అనంతరాజుపేట) మొదటి బహుమతి స్యాధించాడు. కె.శ్రీనివాస్(చినలతెరపి), విజయకుమార్(వెంకటరామన్నగూడెం) రెండు, మూడు బహుమతులు పొందారు. బాలికల 1500 మీటర్ల పరుగులో తేజ(వెంకటరామన్న గూడెం, కె.హారిక(అనంతరాజుపేట), కె.సమీర(చినలతెరపి) మొదటి మూడు బహుమతులు పొందారు. డిస్కస్‌త్రోలో సుప్రియ (అనంతరాజుపేట), చంద్రిక (అనంతరాజుపేట), ఎ.లక్ష్మి (పార్వతిపురం) బహుమతులు పొందారు. అనంతరాజుపేట, మార్కాపురం జట్ల మధ్య జరిగిన కబడ్డీ బాలుర పోటీల్లో అనంతరాజుపేట విద్యార్థులు విజయం సాధించారు. అనంతరాజుపేట, పులివెందుల జట్ల మధ్య నిర్వహించిన బాలికల త్రోబాల్ పోటీల్లో అనంతరాజు పేట జట్టు విజయం సాధించింది.



మాట్లాడుతున్న డిఆర్‌ఒ మధుసూదన్‌రావు

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-రాయచోటి : పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని డిఆర్‌ఒ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. మదనపల్లి రోడ్‌లోని పిసిఆర్ కల్యాణ మండపంలో బుధవారం పదవ తరగతి ఫలితాలపై ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటుచేసిన సమీక్ష సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో ఆయన మాట్లా డుతూ పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రశ్నా పత్రాలపై ప్రతి విద్యార్థికి అవగాహన పెంచాలని, అలా పెంచినప్పుడే విద్యార్థి బాగా చదివి మంచి ఫలితాలను సాధిస్తారని అన్నారు. చదువులో వెనుకబడిన సి, డి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. డిఇఒ సుబ్రమణ్యం మాట్లాడుతూ పరీక్షల పట్ల విద్యార్థులలో ఉన్న భయాన్ని, ఒత్తిడిని తొలగించడానికి ప్రధానో పాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావ రణంలో కట్టుదిట్టంగా నిర్వహిస్తామన్నారు. డిప్యూటీ డిఇఒ శివప్రకాష్‌రెడ్డి మాట్లా డుతూ చదువులో వెనుక బడిన విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించేందుకు పాఠ్యాంశాలలోని ముఖ్యమైన భావనలపై, పటాలపై, పట్టికలపై అవగాహన కలిగించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. అనంతరం షేక్ మహమ్మద్ హసీం ఆధ్వర్యంలో నిపుణులైన ఉర్దూ ఉపాధ్యాయులు పదవ తరగతి ఉర్దూ విద్యార్థుల కోసం తయారుచేసిన అధ్యయన సామగ్రిని అధికారులు ఆవిష్క రించారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నర సింహారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ఐఇడి కో-ఆర్డినేటర్ జనార్ధన్, జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ జంబోరీ వేడుకల్లో స్కౌట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాయచోటి : తమిళనాడులోని తిరుచురాపల్లిలో జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ జంబోరీ వేడుకలలో పాల్గొని ప్రతిభ చూపిన జిల్లా స్కౌట్ విద్యార్థులను బుధవారం ఎస్పి విద్యాసాగర్ నాయుడు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. జంబోరీ వేడుకలలో ప్రతిభ చూపి అభినందనలు పొందిన వారిలో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తరుణ్ కుమార్ గౌడ్, వీర వెంకట ప్రణీత్, నాగచైతన్యరెడ్డి, వెంకటేశ్వర, శ్రీనివాసులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మన విద్యార్థులు జాతీయ జంబోరి వేడుకలలో పాల్గొని ప్రతిభ చూపి జిల్లాకు పేరు తేవడం గర్వకారణంగా ఉందన్నారు. జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే జాతీయ జంబోరి అనేది విద్యార్థులకు ఒక పండుగ లాంటిదన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి దాదాపు 25 వేల మంది హాజరయిన ఈ వేడుకలలో సాంస్కృతిక కార్యక్ర మాల ప్రదర్శన, ఫుడ్ ఎగ్జిబిషన్, మార్చ్ ఫాస్ట్, యోగ, క్యాంప్ ఫైర్ తదితర విభా గాల్లో మన విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారన్నారు. అనంతరం డిఆర్‌ఓ మధుసూదన్‌రావు, డిఇఒ సుబ్రహ్మణ్యం, డివైఇఒ శివప్రకాష్‌రెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ నితిన్‌రెడ్డి, నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండూరు శ్రీనివాసరాజు, డిసిఈబి సెక్రటరీ నాగ మునిరెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బోయినపల్లెలో రూ.4లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారు

- దళిత రైతు మృతిపై ప్రజాసంఘాల నిరసన



బాధితులకు అండగా ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తన పొలానికి ఏర్పడిన దారి సమస్య పరిష్కారానికి దశాబ్ద కాలంగా పోరాడిన రైతు ప్రాణాలను ప్రత్యర్థి వర్గమైన పెత్తందార్లు తీసేటంఇరు. పైగా ఆత్మహత్యగా చిత్రీకరించి పోలీసుల అండతో బయ టపడాలనుకున్నారు. ప్రజాసంఘాల ఆందోళనతో దిగొచ్చిన ఖాకీలు చేసేది లేక నిందితులపై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెట్టడంతో ఆందోళన విరమించారు. మండలంలోని పిచ్చల వాళ్ళపల్లెకు చెందిన దళిత రైతు నరసింహులుకు రెండు ఎకరాల పొలం ఉంది. వీరి పొలానికి ముందుగా అదే గ్రామానికి చెందిన పుత్తూరు రెడ్డప్ప నాయుడు పొలం ఉంది. దశాబ్దకాలంగా దళిత రైతు పొలంలోకి వెళ్ళనీకుండా అడు కుంటున్నాడు. ఐదేళ్ల క్రితం దళిత రైతు నరసింహులు పొలంలో బోరు వేసుకోవడంతో పుష్కలంగా నీరు పడి మంచి పంటలు పండిస్తుం డడంతో రెడ్డప్ప జీర్ణించుకోలేకపోయాడు. తన పొలంలో వెళ్లకూడదని ఆంక్షలు పెట్టి వేధించసాగాడు. దళిత రైతు అధికారుల చుట్టూ, పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పడుకున్న రైతు నరసింహులు అర్ధరాత్రి కనపడకుండా పోయాడు. భార్య రెడ్డమ్మ మేల్కొని భర్త కోసం వెతకుతూ కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయం పొలం వద్దకు వెళ్లింది. ప్రత్యర్థి రైతు రెడ్డప్ప వ్యవసాయ పొలంలోని నేరేడు చెట్టుకు భర్త ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనబ డ్డాడు. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తన భర్త నరసింహులును రెడ్డప్ప అతని కుటుంబ సభ్యులు హతమార్చారని రోదించసాగారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం తాలూకా సిఐ కళా వెంకట్ర మణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితులిచ్చిన ఫిర్యాదు ప్రకారం కాకుండా అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేశారు. తన భర్తను హత్య చేశారని చెబుతున్నా హత్యాయత్నం కేసు నమోదు చేయలేదని మృతుడు భార్య ఆరోపించింది. విషయం తెలుసుకున్న బాస్, బిఎస్‌పి, సిపిఎం, సిపిఐ నేతలు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులకు అండగా నిలిచారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసుల వైఖరి నశించాలని నినదించారు. ఈ సందర్భంగా బాస్ నేత శివప్రసాద్, సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ దళిత రైతుకు దశాబ్ద కాలంగా దారి సమస్య ఉన్నా పరిష్కరించని రెవెన్యూ అధికారులపై కూడా కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. దళిత రైతుకు చెందిన భూములనే వాళ్ల పూర్వీకుల నుంచే కారు చౌకగా కొట్టేసిన రెడ్డెప్ప పెద్ద భూస్వామన్నారు. డబ్బుతో, అధికార పలుకుబడితో పోలీసులను, రెవెన్యూ అధికారులను మెయింటెన్ చేసుకుంటూ దళితుల భూములను, అటవీ భూములను అప్పనంగా ఆక్రమించుకున్నాడని పేర్కొన్నారు. నిందితుడు రెడ్డప్పనాయుడు, అతని భార్య, కుమార్తెపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న టి.ఈశ్వర్

రాజ్యాంగం బలహీనుల రక్షణ కవచం

ప్రజాశక్తి-రాయచోటి

దేశంలోని బలహీనుల హక్కులకు రక్షణ కవచంగా మన రాజ్యాంగం ఉందని దాని గురించి విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రతిభా జూనియర్ కళాశాలలో రాజ్యాంగం-చట్టాలపై చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26 నుంచి అమలులోనికి వచ్చిన మన భారత రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరే కంగా మన దేశ స్వాతంత్ర సమరయోధులు వివిధ రూపాలలో పోరాటం చేసి సాధించిన ఫలితాలే రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ మనకు అందించారని, రాజ్యాంగం గొడుగు నీడలోనే నేడు బలహీనులంతా రక్షణ పొందుతున్నారన్నారు. న్యాయవాది డి.నాగముని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చెట్లను పెంచడం వలన వచ్చే ప్రయోజనాలను వివరిం చారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం గురించి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రవి శంకర్ వివరించారు. ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివగంగిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులే అసలైన మార్గదర్శకులని అన్నారు. వారు చెప్పిన మాటలు విని విద్యార్థులు నేర్చుకోవాలన్నారు. ఇటీవల రాయచోటిలో ఒక ఉపాధ్యాయుడిపై విద్యార్థులు దాడి చేసి ప్రాణాలు తీసిన సంఘటనను వివ రించి ఇలాంటి చెడు మార్గంలో విద్యార్థులు పోకూడదని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె.నాగేశ్వర్, వరలక్ష్మి, శివకుమార్ పాల్గొన్నారు.



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, సాయివికాస్‌రెడ్డి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిట్వేలి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మండ లంలో బుధవారం తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీద్దపల్లి గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి టిడిపి యువనాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీ యమన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాజుకుంట సర్పంచ్ గుత్తి నర్సింహులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రచయితల మహాసభలకు 'గంగనపల్లి'

ప్రజాశక్తి-నందలూరు

ఈనెల 8, 9 తేదీలలో కడపలో జరిగే వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలకు మండ లంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ హాజరవుతున్నారు. ఈ మేరకు మహాసభల అధ్యక్షులు డాక్టర్ మూల మల్లికార్జున్ రెడ్డి నుంచి తనకు ఆహ్వానం అందిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు పండితులుగా, తెలుగుభాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శిగా, కవిగా, రచయితగా భాషా భివృద్ధికి కృషి చేస్తున్న గంగనపల్లి వెంకటరమణ మహాసభలలో మన రాయలసీమ చరిత అనే అం శంపై రచించిన పద్య కవిత లను వినిపించనున్నారు. మహాసభలలో ఆదివారం జరిగే అష్టావధాన కార్యక్ర మంలో అప్రస్తుత ప్రశంస అనే అంశానికి పృచ్ఛకునిగా వ్యవహరించనున్నారు. వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం అనే పేరుతో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం 2వ సాహిత్య, సాంస్కృతిక మహాసభలను శని, ఆదివారాలలో కడప నగరంలోని ఐఎంఎ హాలులో నిర్వహి స్తోంది.

గుండెపోటుతో వైసిపి మండల కన్వీనర్ మృతి

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

వైసిపి మండల కన్వీనర్ గుంటు మడుగు సుధాకర్‌రాజు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి నాయకులు ముప్పాల హేమన వర్మ, ఆర్‌వి రమణ, శ్రీనివా సులురెడ్డి, రాజారెడ్డి అక్కడికి చేరుకొని ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కొరముట్ల, ధ్వజారెడ్డి మాట్లాడుతూ సుధాకర్‌రాజు ఆకస్మిక మృతి బాధాకరమని ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేమని అన్నారు.

రేపు చిన్నమండెం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-చిన్నమండెం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఉదయం10.30 గంటలకు మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ తెలిపారు. జడ్‌పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమా వేశానికి హాజరు కావాలని కోరారు. మండల లంలోని అధికారులు ప్రగతి నివేదికతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చిన్నమండెం

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధిచి వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సిడీ రుణముల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణపత్రం కలిగి 21 నుంచి 60 సంవత్సరముల లోపు వయసు గలవారు అర్హులని తెలిపారు. అర్హులందరూ ఈనెల 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ అబ్దుల్ రహీం

కల్వర్టు పనులు పరిశీలన

ప్రజాశక్తి- కలకడ : మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ ఆర మడక లవారిపల్లె సమీపంలో మరమ్మతులకు గురైన కల్వర్టు పనులను బుధవారం ఎంపిడిఒ అబ్దుల్‌రహీం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించాలని సూచించినట్లు తెలి పారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే వస్తున్న మహిళలతో పనులపై ఆరా తీసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పిఆర్ఎఇ రూపసాగర్, ఎపిఒ చెన్నకేశవులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రామస్తులు తెలిపారు.

IN THE COURT OF THE CIVIL JUDGE SENIOR DIVISION AT BELAPUR

CIVIL MA NO. 868 OF 2023

Old Civil M.A. No-113 of 2020

1) Mr Shaikh Mubashar Ahmed, Row House No 13, Shree Mayuresh Row House Owners CHS Ltd Plot No 118.119 124 & 125, Sector 21 Nerul (E) Navi Mumbai 400706. ....Applicant

Vs

1) Smt Shaikh Vahidunnisa, 17-390-2-B-10-7-1, NVR Street Near Moti Nagar Madanaalle Municipality District, Chittoor Andhra Pradesh 517525.
2) Mrs Syed Ghousia Mubeen, W/o Aejaz Basha Syed MPL Road Near Bus Stand Kalicheria, Chittoor Andhra Pradesh 517297.
3) Smt Sabira Bee Shaikh, 17-390-2-B-10-7-1 NVR Street Near Moti Nagar Madanaalle Municipality District Chittoor Andhra Pradesh 517525.
....Respondents

PUBLIC NOTICE

Whereas the Applicant above named have filed an application for grant of Heirship Certificate in respect of the property more particularly described in the schedule hereunder left by the LATE AKTHER AHMED SHAIKH, who died on 14.04.2016 at Madanaalle Door No 17-17-390-2B-10-7-1 NVR Street, Madanaalle Municipality District Chittoor Andhra Pradesh 517325. And whereas if any persons have any right, title, interest, or share of any nature whatsoever in the said property described in the schedule hereunder is hereby invited to submit their objection in the Court within the period of 30 days from the date of publication of this Notice.

SCHEDULE OF PROPERTY

50% Share in Row House No.13, Shree Mayuresh Row House Owners CHS Ltd; Plot No 118.119 124 & 125, Sector 21 Nerul (E), Navi Mumbai 400706. As such if nothing is received within the period of 30 (Thirty) days from the date of publication of this notice the application of the Applicant shall be allowed and the heirship certificate as prayed for shall be granted Given under my hand and seal of this day of 06/01/2025.

NANASAHEB SURYAWANSHI

Cell: 9325118204.

ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోండి

- డాక్టర్ పర్వీన్ సుల్తానా

ప్రజాశక్తి-కలికిరి

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని డాక్టర్ పర్వీన్ సుల్తానా తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద అమలవుతున్న ఎన్‌సిడి, తల్లీబిడ్డ సంరక్షణ, కుటుంబ పథకం తదితర పథకాల అమలు తీరును పరీక్షించడానికి కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ యూ నిటి మానిటర్ చేసి బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులుకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. ఫిజియోథెరపీ యూనిట్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వై.పవన్‌కుమార్ ఆస్పత్రితో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు గురించి వివరించారు. ఈ పరిశీలనలో డిపిఒ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సిమ్రాన్, ఫిజియోథెరపిస్ట్ మురళీ, హెడ్ సిస్టర్ వనజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం

కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి- కలకడ

కుష్టు వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎంవి.కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గత నెల 30 నుంచి ఈనెల 13వ తేదీ వరకు స్పర్శ కుష్టు వ్యాధిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మండలంలోని కదిరాయచెర్వు జడ్‌పిహై స్కూల్ విద్యా ర్థులకు, 104 సేవలకు హాజరైన ప్రజలకు డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ కుష్టువ్యాధి సర్వే, లక్ష ణాలుపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరము కుష్ఠువ్యాధి ఇంటింటి సర్వేను 'అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్టువ్యాధిని గుర్తించి చికిత్సను అందిస్తామం' అనే నినాదంతో చేస్తున్నామని తెలిపారు. కుష్టు వ్యాధి ఒక సూక్ష్మ క్రిమి వల్ల వస్తుందని స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో ఉండి మచ్చ పై భాగంలో వెంట్రుకలు మొలచవని తెలిపారు. నొప్పి ఉండ దని, మిన, మిన మని మెరుస్తూ ఉంటుందని తెలిపారు. శరీరంలో ఏ భాగంలో నైనా వస్తుందని చెప్పారు. ఒక మచ్చ నుంచి ఐదు మచ్చులు లోపు ఉంటే పాసి బాసిల్లయి అంటాని, ఇందుకు 6 నెలలు చికిత్స ,ఒకవేళ ఐదు కంటే ఎక్కువ మచ్చులు ఉంటే మల్టీ బాసిల్లయి అంటరని ఇందుకు ఒక సంవత్సరం పాటు మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. కుష్టు వ్యాధికి చికిత్స, పరీక్షలు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తుందని అన్నారు. అనంతరం కుష్ఠువ్యాధి పై అవగాహనా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, హెచ్‌ఎం నసీబ్ జాన్, ఆరోగ్యవిస్తరణ అధికారి జయరామయ్య, పర్యవేక్షకులు రెడ్డెమ్మ, ఎఎన్‌ఎం శ్రీలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు శివ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం

ప్రజాశక్తి-నందలూరు

నేల, నీరు, గాలి మనకు ప్రకృతి ప్రసాదించిన వరాలని వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యతఅని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో ఎన్‌జిసి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ క్రాప్స్ రాజంపేట రీజియన్ కో-ఆర్డినేటర్ రవిశం కర్‌రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. చిత్తడి నేలలు సముద్రానికి, నేలకు మధ్యలో వారధులుగా ఉండి అటు సముద్ర నీటిని శుద్ధిచేయుచు ఇటు పరివాహక ప్రాంతాలను వరదల నుండి కాపాడుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం కాలుష్యం కారణంగా కొందరు అవగాహనా రాహిత్యంతో చిత్తడి నేలలను ధ్వంసం చేయడం ద్వారా విలువైన మ్యాంగ్రూవు మొక్కలు, అరుదైన చేప జాతులు అంతరించిపోతున్నాయని అన్నారు. దీనివల్ల భవిష్యత్ తరాలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల స్పృహను కలిగి ఉండి సహజ వనరులు కాపాడుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ శిల్పి ఆనందాచారి ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం చేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్ర మంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, గౌరి, స్వర్ణలత, వెంకటసుబ్బయ్య, మస్తాన్ జ్యోతి ప్రియ, గీత, ప్రమీల పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని లేపాకవారిపల్లిలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం నుంచి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. ప్రతి రైతూ ఇ-పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం గురించి రైతులకు వివరించి చెప్పారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ లేపాకువారిపల్లి దళితవాడలో ఉన్న రైతు కూలీలకు స్వయం ఉపాధి గురించి పథకాల గురించి వివరించారు. రైతు ఉత్పత్తి దారులు సంఘంలో చేరాలంటే సభ్యత రుసుం చెల్లించి సంఘంలో చేర్చుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సంఘం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివేక్ రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి మాట్లాడుతూ ఇంటి పరిసరాల ప్రాంతంలో కిచెన్ గార్డ్ వేసుకోవడం వలన కలిగే లాభాలను తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రవీణ్, దిలీప్‌కుమార్, ఉదయభాను డ్రిప్ సిబ్బంది శివారెడ్డి పాల్గొన్నారు.

9న ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనెల 9న వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక రంగసముద్రం రోడ్డు,శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీలో ఉచిత కేన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందన్నారు. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య నిపుణులు నుంచి స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ ,ప్రోస్టేట్ క్యాన్సర్, సర్వైకల్ కేన్సర్, స్త్రీ పరిశు భ్రతపై అవగాహన సదస్సు, కేన్సర్‌తో బాధపడుతున్న వారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు. ఇసిజి, ఎకో, కేన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్నీ వివరాలకు డాక్టర్ లోకేష్ భరణి 7799110121, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నోటీసు ప్రకటన

మా కక్ష దారులైన వీరబల్లి మండలం, గ్రామం కస్పాలో యుండు దొంతి చిన్న చెంగల్ రాయ శెట్టి భార్య ప్రమీలమ్మ తరపు ఇచ్చు లీగల్ నోటీస్ ఇన్స్ట్రక్షన్స్ మేరకు మా కక్షదారు రాలు ఈ క్రింది కనపరిచిన షెడ్యూల్ ఆస్తిని రాయచోటి టౌన్ బోస్ నగర్ వీధిలో యుండు పాలెం రామ గోవిందు భార్య కళావతి వద్ద నుండి 17 లక్షల 50 వేల రూపాయలు ధర ఖరారు చేసుకుని 9-3-2022వ తేదీన అడ్వాన్సు 15 లక్షల రూపాయలు నగదుగ ఇచ్చి ఉన్నారు. మిగతా పైకం మూడు సంవత్సరంల కాలం నాటికి 2 లక్షల 50 వేల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసి ఇచ్చేటట్లు అగ్రిమెంట్ వ్రాయించి ఇచ్చి ఉన్నది. సదరు కళావతి 23-11-2024వ తేదీన మరణించినందున ఈమెకు వారసులు 1.పాలెం భాస్కర్, పాలెం శశికర కలిగి ఉన్నారు.వీరిలో పాలెం శశికర గతించినందున వారసులు భార్య 2.పాలెం జయ శ్రీచౌదరి కుమార్తెలు 3. యోష్మిత బబ్లీ, 4. యోగిత బాబి అనువారు ఉన్నారు. కావున మా కక్ష దారులు మిమ్మలను ఎన్నిసార్లు రిజిస్టర్ చేసి ఇవ్వమని అడిగినను కాలయాపన చేయుచున్నా రు. కావున మీరు 13-2-20 25వ తేదీన రాయచోటి సబ్ రిజిస్టర్ ఆఫీ సుకు వచ్చి ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీకు చెల్లించవలసిన బ్యాలెన్స్ మా కక్ష దారులు చెల్లించుటకు రెడీగా ఉన్నందున మీరు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలరు. లేని పక్షంలో కోర్టుకు కట్టి రిజిస్టర్ చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాది.

షెడ్యూల్

కడప జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాయచోటి సబ్ డివిజన్ గొర్లమదేడు గ్రామం పంచాయతీలో చేరిన చెర్లోపల్లి గ్రామంలోని పొలం కు ఆస్తి వివరం స.ఖు. డి. నెం .312/5 యందు 1.28 సెంట్లు, స.ఖా.డి.314/1 యందు 2.66 సెంట్లు వెర శి మొత్తం 3 ఎకరాల 94 సెంట్లు పూరా.

పి. రెడ్డయ్య, M.A., L.L.B.,
న్యాయవాది,
రాయచోటి. సెల్: 9493139117.

వైభవంగా వెంకటరమణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కోసవారి పల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయలో టీటీడీ ఆధ్వర్యంలో స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. టిటిడి ఆగమ అడ్వైజర్ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణప్రసాద్ బట్టర్, రమేష్‌బాబు, కృష్ణమూర్తి, ధనుష్ సాంప్రదాయబద్ధంగా నియమ నిష్టలతో ఉదయం శేష వాహనం వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత వెంకటరమణ స్వామిని అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం హంస వాహనల లపై నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ దిశంత్ కుమార్, ఆలయ సిబ్బంది నగేష్, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలం, పెద్దబలిజపల్లి, బాడెపల్లిలో నివాసం ఉంటున్న బాదెపల్లి భాస్కర్‌రెడ్డి గారి భార్య బాడెపల్లి విజయ కుమారికి చెందిన పాస్‌పోర్ట్ పెద్దబలిజపల్లికి వెళ్ళేందుకు రాయచోటి బస్టాండ్‌లో వున్న సమయంలో నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ **X0580168** పోయినది. ఎవరికైనా దొరికి నచో పై చిరునామాకు గాని **7569890397** మొబైల్ నెంబర్‌కు గాని తెలుపగలరు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని బూడిదపల్లి గ్రామ సమీపంలో బుధవారం సమతా సైనిక దళ్ మండల ప్రెసిడెంట్ జయరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన నాయకుడు, పేదల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాలాజీ, జనరల్ సెక్రటరీ రామంజులు, ట్రెజరర్ శివశంకర్, జాయింట్ సెక్రటరీ నాగరాజ పాల్గొన్నారు.

రైతులుంటేనే దేశం సుభిక్షం

- స్వేచ్ఛా ఎన్‌జిఒ యశోదరా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రైతులను ఆదుకొంటేనే దేశానికి సంపద, ఆరోగ్యమని స్వేచ్ఛా ఎన్‌జిఒ యశోదరా అన్నారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులోని గోపాల వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవ సాయంలో యాంత్రిక విధానాలతో ప్రజలు తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నట్లు తన తొమ్మిదేళ్ల రీసర్చ్‌లో కనుగొన్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం, సమాజం చేయూత ను అందించి తిరిగి పురాతన సాంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని చేపడితే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు దేశానికి విలువైన సంపద లభిస్తుందని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ విధానం వల్ల అత్యధిక శాతం ప్రజల్లో డయాబెటిస్ వస్తోందన్నారు. మన పూర్వీకులు కుప్ప వేసిన వరి ధాన్యాన్ని వండుకుని ఆహారంగా భుజించేవారని, ఏనాడు వారు కేన్సర్ లాంటి జబ్బుల బారిన పడలేదని, డయాబెటిస్ వారి దరి కూడ చేరలేదని గుర్తు చేశారు. వరి పంట విషయంలో పంట కోసిన తర్వాత కుప్పవేసి వారం రోజులు ముగ్గిన అనంతరం పంటనూర్పిడి చేస్తే గ్లూకోస్ స్థాయి తగ్గి, వాటిని తీసుకున్న వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వివరించారు. మన పూర్వీకుల ఆరోగ్య నియమాలే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. దేశానికి వెన్నెముకైన రైతన్నకు ప్రభుత్వం, సమాజం అండగా నిలిచి ఆదరించినప్పుడే సంపద, ఆరోగ్యం సమృద్ధిగా ఉంటుందని స్పష్టం చేశారు. పురాతన సాంప్రదాయ పద్ధతులలో ఆహార నియమాలను వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సంపద సంకూరుతుందని చెప్పారు. నేడు ఫ్రిడ్జ్‌లో పెట్టిన ఆహార పదార్థాలను వినియోగించుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా అభివృద్ధి చెందకుండా శరీరంలో చెడు బ్యాక్టీరియా పెరిగిపోయి అనేక రకాల జబ్బులు బారిన పడుతున్నామని అన్నారు. ఈ పరిస్థితులకు స్వస్తి పలకాలంటే సేంద్రీయ వ్యవసాయం పురాతన పద్ధతులు ఎంతో శ్రేయస్కరమని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నారదరెడ్డి, బండి ఆనంద్, గోపాలవనం నిర్వాహకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



రాష్ట్రపతికి పంపే ఉత్తరాలను చూపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడీ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు బుధవారం రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు లేఖ రాసి పోస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మధుర వాణి, రాజేశ్వరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యూటీ ఇవ్వాలని,హైకోర్టు తీర్పు ప్రకారం కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగస్తులుగాను, హెల్పర్స్ నాలుగవ తరగతి ఉద్యోగ స్తులుగా గుర్తించాలన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు లేఖల రాసి ఢిల్లీకి పోస్టు ద్వారా పంపతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయ, ఇద్యా బాగ్యమ్మ, గ్రేసీ, కళ, ప్రభ పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి

రోడ్డు పనులు ముమ్మరం

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతి బల్లసముద్రం గ్రామ సమీపంలో ఉన్న శ్రీవాళీశ్వర స్వామి కొండకు పర్యాటక అభివృద్ధికి నిధులు నుంచి సుమారు రెండు కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని పంచాయతీ రాజ్ ఇఇ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజ హాన్‌బాషా ఆదేశాల మేరకు వచ్చే శివరాత్రి నాటికి భక్తులు స్వామివారి దర్శ నార్థం వాహనాల రాకపోకలు కొండపైకి సులువుగా జరిగేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు రోడ్డు నిర్మాణంలో మట్టిపనులు పూర్తి అయినట్లు తెలిపారు. రెండవ విడతలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో మరో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సి ఉందని తెలిపారు. గట్టు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయరోడ్డు దాదాపు రూ.85 లక్షలతో జరుగుతున్న రోడ్డుపనులు పూర్తి దశకు చేరుకున్నాయని అన్నారు. ఈ పరిశీలనలో డిఇ శివప్రసాద్, కాంట్రాక్టర్ జె.వి.రమణ, మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు యాదవ్, గౌనివారిపల్లి రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

గణతంత్ర దినోత్సవ వేడుకలు-2025లో భాగంగా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న బి.కొత్తకోట మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్‌ని బుధవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. గట్టు జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రెడ్డి గురు ప్రసాద్, జాఫర్‌వలి, భాస్కర్, నాగరాజు, గీతాంజలి ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఎంఇఒ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఆయన పనితీరును గుర్తించి ప్రభుత్వం ప్రశంస పత్రానికి ఎంపిక చేయడం, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం శుభ పరిణామమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ప్రశంస పత్రాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

సదరం సర్టిఫికెట్‌లు రీవెరిఫికేషన్ చేయించుకోవాలి

- ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరాజు

పజాశక్తి-రాజంపేట అర్బన్ : ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం నుంచి వికలత్వ సదరం సర్టిఫికెట్‌లు రివెరిఫికేషన్ జరుగుతుందని రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రి సూప రింటెండెంట్ డాక్టర్ పి.వి.నాగేశ్వరరాజు తెలిపారు. బుధవారం ఏరియా ఆసు పత్రిలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సదరం సర్టిఫికెట్‌లు పొందిన ప్రతి ఒక్కరూ సర్టిఫికెట్ పరిశీలన చేయించుకోవాలని కోరారు. వారంలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కడప నుంచి ఆర్థో విభాగం సదరం సర్టిఫికెట్ పరిశీలన అధి కారిగా డాక్టర్ మహిదర్‌రెడ్డి పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. రోజుకు యాభై సర్టిఫికెట్‌లు పరిశిలిస్తారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్‌లు రద్దయ్యే అవకాశం ఉందన్నారు.

స్టెమీ చికిత్స..గుండెకు భరోసా

ప్రజాశక్తి-వాల్మీకిపురం

గుండె జబ్బుల మరణాలను నివారించే స్టెమీ చికిత్సపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ రవి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు స్టెమీ చికిత్స..గుండెకు భరోసా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఛాతిలో నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సంబంధిత ప్రభుత్వాసుపత్రి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గుండె జబ్బు లక్షణాలు కనిపించిన మొదటి గంటలోపు ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకొని, గుండె జబ్బు లక్షణాలు అని నిర్ధారణ అయితే వారికి వెంటనే రూ.45వేలు విలువ చేసే ఇంజక్షన్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ స్టెమీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సోని, డాక్టర్లు శివాని, శ్రీలక్ష్మి, మమత, ఆసిఫ్, హర్షిత, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్



మాట్లాడుతున్న ఎఎస్‌పి హెగ్డే

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు : ఎఎస్‌పి

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని తుమ్మ చెట్లపల్లి గ్రామ శివారులో గల వంకలో అక్రమంగా నిల్వ దాచిన 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు ఎఎస్‌పి మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, స్మగర్లను మీడియా ఎదుట హజరు పరిచారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ ముందస్తు రాబడిన సమా చారం మేరకు కోడూరు సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ రఘు రాం సిబ్బందితో కలిసి దాడులు చేశారని తెలిపారు. ఈదాడుల్లో రూ.4లక్షలు విలువ చేసే 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, చిట్వేలి, కోడూరుకు చెందిన చరణ్, వెంకటరమణ, నాగేంద్ర అనే ముగ్గురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణా పై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. సమాజంలోని అందరూ అటవీ సంపద కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. యువత ముఖ్యంగా చెడు వ్యస నాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. అనంతరం ఎర్రచనం దొంగలను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రహస్యంగా జూదమాడుతున్న ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు బి.కొత్తకోట సిఐ జీవన్‌గంగానాథ్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శీలంవారిపల్లి పంచాయతీ, గుడిపల్లి దగ్గర మధుకర్ రెడ్డి, మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని అందిన ముందస్తు సమాచారం తమ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడుల్లో దాదం విశ్వేశ్వర్ రెడ్డి, జి.సుదర్శన్ రెడ్డి, దేవిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కల్లుపల్లి నగేష్, బొమ్మసాని చిన్నకృష్ణ, పాపవాండ్లపల్లి, దయ్యాల రామలిం గారెడ్డి, మోపురి రాజన్న, ఎన్.నాగశేషు మరి కొందరు కలిసి జూదం ఆడు తుం డగా అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1,30,720లు నగదు, 5 మోటార్ సైకిళ్ళు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బొజ్జనాయక్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.